విషయము నెం. : 250

రి.క. నం.2547/91-జి3.

విషయము :- నగరాభివృద్ధి సంస్థ - ప్రణాళికా విభాగము - హడ్కో వారి ఋణ సదుపాయముతో సీతమ్మధారలో గృహ నిర్మాణ సముదాయమునకు అనుమతి - కోరడమైనది.

---

ఎజెండా నోటు :

నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం, సీతమ్మధారలో అనగా సర్వే నెం.1/భా11 మరియు 12 భాగం మద్దిలపాలెం గ్రామమునకు చెందిన భాగములలో హడ్కో వారి ఋణ సదుపాయముతో హెచ్.ఐ.జి-1 మరియు హెచ్.ఐ.జి-2 గృహ నిర్మాణ పథకములకు చేపట్టుటకు హడ్కో వారిని కోరి యున్నారు. దీని యొక్క స్థల విస్తీర్ణం ఎ.3700 లు. మొత్తం ప్రాజెక్టు ధర రూ.548-76 లక్షలు. సదరు భూములు నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం వారికి యిదివరలోనే బదలాయింపు జరిగినది. దీనికి సంబంధించిన ప్రాజెక్టు వివరములు ఈ దిగువ సూచించిన విధముగ పొందు పరచడమైనది.

| వరుస నెం. | కేటగిరీ | యూనిట్ల వివరములు. | ప్లింత్ ఏరియా | యూనిట్ ధర రూ.లక్షలలో | వడ్డీ రేటు |
|---|---|---|---|---|---|
| 1. | హెచ్.ఐ.జి-I | 32 ఆకాశ హర్మ్యాలు | 1500 ~~1150~~ | 4,74,661/- ~~4,94,500/-~~ | 16 శాతం |
| 2. | హెచ్.ఐ.జి-II | 112 ఆకాశ హర్మ్యాలు | ~~1360~~ 1150 | ~~5,84,800/-~~ 3,69,784/- | 16 శాతం |

నిర్మాణ వ్యవధి : 13½ ~~15~~ సంవత్సరములు.
ప్రాజెక్టు వ్యవధి : 1 1/2 సం.లు.
హడ్కో ఋణ సహాయము : రూ.288 లక్షలు.

యిందు సంబంధిత ప్రతిపాదనలును, డాక్యుమెంటేషను ఛార్జీలు నిమిత్తం రూ.10,000/-లు చొప్పున రెండు బ్యాంకు డ్రాఫ్టులను పైన తెలిపిన ప్రాజెక్టుల మంజూరుకు హడ్కో వారికి పంపించడమైనది. సంబంధిత ప్రతిపాదనలును, హడ్కో రీజనలు టెక్నికల్ కమిటీ వారు తే/12-10-1992దీన ఆమోదించి యున్నారు.

కావున సదరు ప్రతిపాదనలు నగరాభివృద్ధి సంస్థ విశాఖపట్నం వారి పరిశీలన నిమిత్తం కోరడమైనది.

SUBJECT NO.250 RATIFIED.